www.prajasakti.com
గురువారం 25 డిసెంబర్ 2025
5
ఏలూరు

జిల్లాస్థాయి పోటీల్లో బుట్టాయగూడెం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ ఆధ్వర్యంలో మంగళవారం భీమవరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆటల పోటీల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో కబడ్డీ, కోకో, రన్నింగ్, షాట్‌పుట్‌ల్లో మెడల్స్, సర్టిఫికెట్లు గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపల్ కుసుమ అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని తెలిపారు. కబడ్డీలో మొదటి బహుమతి, పరుగుపందెంలో రెండో బహుమతి, మూడో బహుమతి, షార్ట్‌పుట్‌లో మొదటి బహుమతి, మూడో బహుమతి సాధించారు.

'సర్వజన'లో సగం.. సగం..!

ఏలూరు సర్వజన ఆసుపత్రిలో సమస్యలు తిష్ట
నేటికీ డిఆర్ ఎక్స్‌రే మిషన్ ఏర్పాటు చేయని దుస్థితి
పాత ఎక్స్‌రే మిషన్‌తో సిబ్బంది తంటాలు.. రోగులకు ఇక్కట్లు
మెడికల్ కాలేజీ ప్రారంభమై మూడేళ్లు గడుస్తున్నా అభివృద్ధి శూన్యం
ఖాళీగా ఉన్న 49 డాక్టర్ పోస్టులు
కేన్సర్, న్యూరాలజీ రోగుల కష్టాలు వర్ణనాతీతం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరు సర్వజన ఆసుపత్రిలో సమస్యలకు మోక్షం ఎప్పటికి దొరుకుతుందో అర్థం కాని పరిస్థితి. మెడికల్ కాలేజీ ప్రారంభమై మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ సరిపడా వైద్యులుగాని, సిబ్బందిగాని, అధునాతన పరికరాలుగాని లేకుండాపోయాయి. దీంతో అక్కడ పని చేసే వైద్యులు, సిబ్బందిపై తీవ్రమైన పనిభారం పడుతోంది. సర్వజన ఆసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు సరైన కృషి చేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి జిల్లాకు తలమానికంగా ఉండాల్సిన ఏలూరు సర్వజన ఆసుపత్రి అరకొర వసతులతో కునారిల్లుతోంది. జిల్లా నలుమూలల నుంచి ప్రతిరోజూ వెయ్యికిపైగా రోగులు ఇక్కడకు వస్తుంటారు. 300కుపైగా ఇన్ పేషెంట్ బెడ్స్ ఉన్నాయి. జిల్లా ఆసుపత్రిగా ఉన్నప్పుడు అద్భుత సేవలందించగా, బోధనా ఆసుపత్రిగా మారిన తర్వాత పరిస్థితి ఘోరంగా తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు మెడికల్ కాలేజీకి సంబంధించి వివిధ విభాగాల్లో ప్రొఫెసర్లు 26 మంది, అసోసియేట్ ప్రొఫెసర్లు 48 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 69 మంది మొత్తం 143 మంది ఉండాలి. కేవలం 94 మంది మాత్రమే పని చేస్తున్నారు. 49 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా న్యూరాలజీ, న్యూరో సర్జరీ, నెప్రాలజీ, యూరాలజీ విభాగాల్లో వైద్యులే లేకుండాపోయారు. కేన్సర్‌కు సంబంధించిన సర్జికల్ అంకాలజీ, మెడికల్ అంకాలజీ, రేడియేషన్ అంకాలజీ విభాగంలోనూ వైద్యులు లేరు. గుండె సంబంధిత వైద్యులు లేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుత పరిస్థితుల్లో కేన్సర్, గుండె, కిడ్నీ, న్యూరో సమస్యలే ఎక్కువగా జనాన్ని బాధిస్తున్నాయి. అటువంటి చికిత్సకు సంబంధించిన వైద్యులు లేకపోతే రోగుల పరిస్థితి ఏమిటనే ఆలోచన ప్రభుత్వానికి లేకుండాపోయింది. పేరుకే మెడికల్ కాలేజీగాని వసతులు లేని పరిస్థితి ఉంది. పీడీయాట్రిక్ విభాగానికి సంబంధించి ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు ఉండాలి. అయితే ఒక్కరూ లేకుండాపోయారు. నర్సింగ్ సిబ్బంది సైతం 200 మందికిపైగా ఉండాల్సి ఉండగా 60 శాతం మాత్రమే ఉన్నారు. ప్రతి విభాగంలోనూ వైద్యులు, సిబ్బంది కొరత వేధిస్తోంది. దీంతో రోగులకు సరైన వైద్యం అందని పరిస్థితి. దీంతో చిన్నపాటి కేసులను సైతం విజయవాడ రిఫర్ చేసేస్తూ ఇక్కడి వైద్యులు చేతులు దులుపుకుంటున్నారు. పూర్తిస్థాయిలో వైద్యం అందించాల్సిన బోధనా ఆసుపత్రి కాస్తా, రిఫరల్ ఆసుపత్రిగా మారిపోయింది. ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పారిశుధ్యం వంటి వాటిపై మాట్లాడుతున్నారే తప్ప వైద్యులు, సిబ్బంది కొరతపై మాత్రం నోరువిప్పడం లేదు. వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చేస్తేనే ఏలూరు సర్వజన ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యం అందే పరిస్థితి ఉంటుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

నేటికీ పాత ఎక్స్‌రే మిషన్‌తోనే కాలక్షేపం

జిల్లా ఆసుపత్రి నుంచి సర్వజన ఆసుపత్రిగా మారినప్పటికీ పాత ఎక్స్‌రే మిషన్లతోనే కాలం గడిపేస్తున్న పరిస్థితి. దీంతో రోగుల అవస్థలు వర్ణనాతీతం. ఎక్స్‌రేకు సంబంధించి అధునాతన పరికరాలు డిఆర్ (డైరెక్ట్ రేడియోగ్రఫీ) సిస్టమ్ వచ్చినప్పటికీ ఏలూరు సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేయలేదు. తణుకు ప్రభుత్వాసుపత్రిలో డిఆర్ సిస్టిమ్ ఆధారంగా ఎక్స్‌రే తీస్తున్నారు. ఏలూరు బోధనా ఆసుపత్రిలో మాత్రం ఏర్పాటు చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. జిల్లా ఆసుపత్రిగా ఉన్నప్పుడు ఉన్న ఎక్స్‌రే మిషన్‌తోనే ఇప్పటికీ ఎక్స్‌రేలు తీస్తున్నారు. దీంతో సమయం ఎక్కువ తీసుకుంటుంది. తరచూ ఎక్స్‌రే మిషన్ మరమ్మతులకు గురవ్వడంతో సిబ్బందితోపాటు రోగులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిఆర్ ఎక్స్‌రే మిషన్ ఏర్పాటు చేస్తే ఎక్స్‌రే తీసిన వెంటనే డాక్టర్‌కు నేరుగా చేరుతుంది. దీంతో వెంటనే ఎక్స్‌రే చూసి వైద్యులు మందులు రాసే అవకాశం ఉంటుంది. అటువంటి పరిస్థితి సర్వజన ఆసుపత్రిలో లేకుండాపోయింది. ప్రతిరోజూ సర్వజన ఆసుపత్రిలో 150 నుంచి 170 వరకూ ఎక్స్‌రేలు తీస్తున్నారు. అధునాతన డిఆర్ ఎక్స్‌రే మిషన్ ఉంటే రోగులకు ఎంతగానో మేలు జరుగుతుంది. అంతేకాకుండా ఎక్స్‌రే విభాగంలో పది మంది సిబ్బంది పని చేయాల్సి ఉండగా ఆరుగురు మాత్రమే ఉన్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కీలకమైన ఎక్స్‌రే విభాగంపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలని రోగులు కోరుతున్నారు.

వార్త మెయిన్‌లో



పోలవరం ప్రాజెక్టు పనును పరిశీలిస్తున్న అథారిటీ బృందం

'పోలవరం'పై అథార్టీ సంతృప్తి

వార్త మెయిన్‌లో



బాధిత గిరిజనులతో మాట్లాడిన అనంతరం సమావేశంలో మాట్లాడుతున్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

గిరిజనులపై దాడి అమానుషం

కారకులైన పోలీసు, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి
వ్యకాస, రైతు, కౌలురైతు నేతల డిమాండ్
ధ్వంసం చేసిన పంట పరిశీలన, బాధితులకు పరామర్శ

ఉత్సాహపూరితంగా కొల్లేరు ఉత్సవం

ఏర్పాట్లపై కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమీక్ష

ప్రజాశక్తి - ఏలూరు

కొల్లేరు ప్రాంతంలో 'కొల్లేరు ఉత్సవాన్ని' ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశపు హాలులో బుధవారం 'కొల్లేరు ఉత్సవం' ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతానికి ప్రస్తుతం విదేశాల నుండి వివిధ రకాల వలస పక్షులు వచ్చే సమయమని, వాటిని ఆసక్తి గల వారందరూ తిలకించేలా రెండు రోజులపాటు 'కొల్లేరు ఉత్సవం' నిర్వహించాలని అన్నారు. అందుకు అనువైన తేదీలను నిర్ణయించాలని, దీనికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి, వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. 'కొల్లేరు ఉత్సవం' సమయంలో పక్షులు చూడటం, బైనాక్యులర్స్ ఏర్పాటు, బోటింగ్ తదితర కార్యక్రమాలకు వచ్చే ప్రజలను అంచనా వేసి, అందుకు అనువైన ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. 'టూరిజం సర్క్యూట్' వివరాలను కార్యక్రమంలో పాల్గొనే వారికి అందుబాటులో ఉంచాలన్నారు. పర్యాటకుల సంఖ్యకు తగినవిధంగా ఫుడ్‌కోర్టులు, స్టాల్స్, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, డిఎఫ్ఒ విజయ, పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ సిహెచ్.పవన్‌కుమార్, పర్యాటకాభివృద్ధి సంస్థ ఇఇ రెడ్డి, జిల్లా పర్యాటకాభివృద్ధి అధికారి పట్టాభిరామయ్య, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.భానుప్రతాప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంట ధ్వంసం, గిరిజనులపై దాడి దారుణం

కారకులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం ఆందోళన

నినదిస్తున్న సిపిఎం నేతలు, కార్యకర్తలు

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

గిరిజనులు సాగు చేసిన మొక్కజొన్న పంటను దగ్గరుండి దున్నేసి, అడ్డొచ్చిన గిరిజన మహిళపై దాడి చేసిన ఎస్ఐ డి.దుర్గామహేశ్వరరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రధాన రహదారి వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లాలోని బుట్టాయగూడెం మండలం ఇనుమూరు గ్రామానికి చెందిన 57 కుటుంబాలకు చెందిన భూమి గత 30 సంవత్సరాల నుంచి గిరిజనులు సాగు చేస్తున్నారని, ఆ భూములు. ప్రభుత్వం భూములుగా నమోదైనా గిరిజనుల పంటను దున్నేయడమేమిటని ప్రశ్నించారు. గిరిజనులు, మహిళలపై దాడికి పాల్పడిన రెవెన్యూ, పోలీసు అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, సభ్యులు నెర్రబోయిన సాయిరాం, తిరోజుల సురేష్, కడారి తిరపతయ్య, ముత్తేష్, లాడే వెంకట్రావు, నాగరాజు, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

పెదలంకలో ఉపాధి కూలీల నిరసన

నినదిస్తున్న వ్యవసాయ కూలీలు

ప్రజాశక్తి - కలిదిండి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్పు చేస్తూ తీసుకొచ్చిన విబిజిఆర్ఎఎంజి బిల్లును నిలుపుదల చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెదలంక గ్రామంలో ఉపాధి కూలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో 100 నుండి 125 రోజులకు పని దినాలు పెంచేలా మార్పులు చేసి ఉపాధి కూలీలకు మేలు చేస్తున్నామని చెబుతూ మోసగిస్తుందని విమర్శించారు. 90 శాతం నిధులు కేంద్రం, 10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించినప్పుడే సగటున 50 రోజుల పని దినాలు కూడా కల్పించలేదన్నారు. ఇప్పుడు దాన్ని 40 శాతానికి పెంచడం అంటే పేదల పొట్ట కొట్టడమేనని అన్నారు. కార్యక్రమంలో నేతలు కె.మహాలక్ష్మి, ఎన్.భాను, టి.కనకదుర్గ, ఎస్.వెంకటలక్ష్మి, ఎం.వెంకటలక్ష్మి, ఎం.నాగలక్ష్మి, ఎన్.బ్రహ్మాజీ, ఎం.సూర్యనారాయణ, ఎం.శేషగిరి, పి.గోపాలం, పి.సత్యనారాయణ, పి.పద్మజ పాల్గొన్నారు.

హైటెక్ టూరిజం బోటు ప్రారంభం



బోటును ప్రారంభించిన జగదీశ్వరి దంపతులు

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టు సమీపంలోని గండి పోశమ్మ ఆలయ సమీపంలో ఉన్న ఎపి టూరిజం బోట్ పాయింట్ వద్ద బుధవారం నూతనంగా నిర్మించిన వారాహి హైటెక్ బోటును ఎపి స్పోర్ట్స్ అథార్టీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ గోదావరి నదిలో పాపికొండల విహారయాత్ర పర్యావరణ ప్రేమికులను ఆకట్టుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. పర్యాటకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా లైఫ్‌జాకెట్లు ధరించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపి ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, కూటమి నాయకులు బెజవాడ గోపి, కాకి అయ్యప్ప, ఆటపాకల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కీటక కారక వ్యాధులపై అవగాహన అవసరం

అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు



పోస్టర్ ఆవిష్కరించిన గోవిందరావు, వైద్య విద్యార్థులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

వైద్య విద్యార్థులు కీటకాల ద్వారా వచ్చే వ్యాధులపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, దోమల నిర్మూలన కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యం ఎంతో అవసరమని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు అన్నారు. స్థానిక ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ దోమలు మానవాళికి తీవ్రమైన హానిని కల్గిస్తాయని తెలిపారు. ముఖ్యంగా మూడు రకాల దోమల వల్ల ఎక్కువ అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని వివరించారు. ఆడ అనాఫిలస్ దోమ కుట్టడం వల్ల మలేరియా జ్వరం, ఏడిస్ దోమ కుట్టడం వల్ల డెంగీ, చికెన్‌గున్యా, జికా జ్వరాలు, క్యూలెక్స్ దోమ కుట్టడం వల్ల బోదకాలు, మెదడువాపు వంటి వ్యాధులు వస్తాయని చెప్పారు. అనాఫిలస్, ఏడిస్ దోమలు మంచినీటి నిల్వ ప్రాంతాల్లో పెరుగుతాయని, క్యూలెక్స్ దోమ మురుగు నీటిలో పెరుగుతుందని తెలిపారు. దోమల జీవన దశలైన గుడ్డు, లార్వా, ప్యూపా మొదలైన దశలను ప్రత్యక్షంగా చూపించి విద్యార్థులకు వివరించారు. డెంగీ దోమ పగటిపూట, మలేరియా దోమ రాత్రిపూట కుడతాయని తెలిపారు. దోమల నిర్మూలనలో వైద్య విద్యార్థులు కూడా చురుగ్గా పాల్గొని, ఫీల్డ్‌కు వెళ్లినప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సోషల్ సైన్స్ లెక్చరర్, సర్జన్‌తోపాటు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుద్దీపాల కాంతుల్లో

చర్చిలకు క్రిస్మస్ కళ

క్రిస్మస్ సందర్భంగా జిల్లాలోని చర్చిలన్నీ విద్యుద్దీపాల కాంతులతో ధగధగలాడుతున్నాయి. చిన్నారులు, మహిళలు, యువత పెద్దసంఖ్యలో బుధవారం రాత్రి చర్చిలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

నూజివీడులో..

ముదినేపల్లిలో..

బడేటి చంటిని సత్కరిస్తున్న చింతలపూడి నేతలు

టిడిపి బలోపేతానికి కృషి

ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్ఎ బడేటి చంటి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా శాయశక్తులా కృషి చేస్తానని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి స్పష్టం చేశారు. కేడర్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా మంత్రులు, ఎంపీ, ఎంఎల్ఎ, పార్టీ ముఖ్య నాయకులందరినీ సమన్వయం చేసుకుని ముందుకు సాగుతానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం విజయాలు సాధించి కూటమి ఖాతాలో వేసే బాధ్యత కార్యకర్తలదేనన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో చింతలపూడి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలొచ్చి నూతన జిల్లా అధ్యక్షుడు చంటిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. వైసిపి నేతల ఉడత ఊపులకు భయపడాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల్లో మంచి స్పందన ఉందని, కార్యకర్తలే పార్టీ బలం అని అన్నారు. సమస్యల పరిష్కారానికి సీనియర్ నాయకులతో కమిటీలు ఏర్పాటు చేస్తామని, అవసరమైతే తానే ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటానని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా అభ్యర్థులను నిలబెట్టి సంపూర్ణ విజయం సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ ఘంటా మురళీరామకృష్ణతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాదంపూడి మత్స్య కేంద్రంలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా మత్స్య శాఖాధికారి బి.రాజ్‌కుమార్

ప్రజాశక్తి - ఏలూరు

ఉంగుటూరు మండలం బాదంపూడిలోని దేశీయ జల మత్స్య సంవర్ధన కేంద్రంలో శిక్షణ పొందేందుకు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మత్స్య శాఖాధికారి బి.రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని కోస్తా జిల్లాలోని వారికీ, మత్స్యకారులు, యువకులు, జాలర్లు, సహకార సంఘాల సభ్యులు, చేపల పెంపకంలో ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన వారు ఈ శిక్షణ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. ఉపకార వేతనాలు లేకుండా 20 సీట్లు ఉన్నాయని, దరఖాస్తుదారులకు ఈ నెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు బాదంపూడిలోని మత్స్యశాఖ సహాయ సంచాలకులు వారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఎంపికైన వారి పేర్లు అదేరోజు సాయంత్రం నాలుగు గంటల తరువాత కార్యాలయం నోటీసు బోర్డులో ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. శిక్షణ 2026 జనవరి ఒకటో తేదీ నుంచి మార్చి 31 వరకూ ఉంటుందని తెలిపారు. శిక్షణా కాలంలో మత్స్య క్షేత్రాలు, రిజర్వాయర్లలో చేపల పెంపకం గురించి బోధనా, ప్రాక్టికల్స్‌తో కూడిన కోర్సు బోధిస్తారని, శిక్షణానంతరం పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేస్తారని పేర్కొన్నారు. ఐదో తరగతి ఆపై చదువుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తారని, వయస్సు 18 నుండి 30 సంవత్సరాల్లోపు ఉండాలని తెలిపారు.

సమాజాభివృద్ధిలో మీడియాది కీలకపాత్ర

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణలో విద్యుత్ శాఖ డివిజన్ ఇఇ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఇఇ

సమాజ అభివృద్ధికి మీడియా కీలక పాత్ర పోషిస్తుందని విద్యుత్ శాఖ జంగారెడ్డిగూడెం డివిజన్ ఇఇ పీర్ అహ్మద్‌ఖాన్ అన్నారు. ప్రజాశక్తి-2026 క్యాలెండర్‌ను ఆయన బుధవారం డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలుస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి జంగారెడ్డిగూడెం విలేకరి ఎల్.వెంకట్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దిరాజు, వెంకటేశ్వరరావులకు సత్కారం

ప్రజాశక్తి - కలిదిండి

ఇరువురిని సన్మానిస్తున్న ప్రముఖులు

కలిదిండిలోని ప్లాటినం జిమ్ ప్రొఫైటర్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన కలిదిండికి చెందిన బొంగు పెద్దిరాజును ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు నీలి సుమన్, ఆర్యవైశ్య సంఘం నాయకులు వూర శ్రీధర్, గొరిపర్తి సత్తిబాబు, గ్రామ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. పెద్దిరాజుతో పాటు 5కె రన్‌లో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన కలిదిండి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావును గొరిపర్తి సత్తిబాబు ఆధ్వర్యంలో కలిదిండిలోని ఆయన నివాసం వద్ద ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నీలపాల వెంకటేశ్వరరావు, మసిముక్కు వెంకటేశ్వరరావు, ఎన్.సుబ్బయ్య, నున్న భగవానులు, కాశీ వరప్రసాద్, తట్టుగోళ్ల నాంచారయ్య, యలవర్తి భవాని, గొరిపర్తి అమ్మాజీ, జిమ్ రెడ్డి, గ్రామ ప్రముఖులు, యాదవ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూలులో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ముదినేపల్లి



మాట్లాడుతున్న రెవరెండ్ వి.ఆశీర్వాదం

క్రీస్తు మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని మండలంలోని కాకరవాడ సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ వి.ఆశీర్వాదం అన్నారు. బుధవారం ముదినేపల్లిలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాస్టర్ ఆశీర్వాదం హాజరై క్రిస్మస్ సందేశం అందించారు. విద్యార్థులు క్రిస్మస్ పాటలు ఆలపించి క్రీస్తు జనన నాటికను ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ ఆర్ఎ.నాగరాజు, స్కూల్ వైస్ ప్రెసిడెంట్ చిట్టూరి నితిన్ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఇండో సాక్సన్ స్కూల్లో...

ఇండో సాక్సన్ హై స్కూల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం కరస్పాండెంట్ ఎంజెల్ర్ట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మండలంలోని వడాలి కాలనీలో మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కో-కన్వీనర్ కొడాలి వినోద్, నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వృద్ధులకు చీరల పంపిణీ

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని వృద్ధ మహిళలకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. మండలంలోని పెణుమర్రు గ్రామానికి చెందిన ఈడా బైరాగి, భాగ్యమ్మ దంపతులు (రిటైర్డ్ ఇఎఓ) గ్రామానికి చెందిన 150 మంది వృద్ధ స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు.

జీలుగుమిల్లి : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ఖాళీ ఆవరణలో రాత్రి గ్రేస్ మందిర్, హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో ఎంఎల్ఏ చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీస్తు జన్మదినానికి సంబంధించిన నాటికను తిలకించారు. ఈ కార్యక్రమంలో హోప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు శామ్యూల్ జాషువా, గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు ఎజ్రా శాస్త్రి, నోవ, సర్పంచి చిర్రి జగదాంబ, టిడిపి, జనసేన మండలాధ్యక్షులు ఎస్.సాయి, పి.రాము, అధికార ప్రతినిధి జి.రవి, సత్యనారాయణ, సంఘస్తులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని చొప్పరామన్నగూడెంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ వి.చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... చొప్పరామన్నగూడెం గ్రామానికి చెందిన సునీత భర్త వెంకటేశ్వరరావు ఏడేళ్ల క్రితం మృతి చెందాడు. సునీత కొయ్యలగూడెంలోని ప్రగతి జిబిఐ కళాశాలలో సూపర్‌వైజర్‌గా పని చేస్తూ కుమార్తె దీపిక (17), కుమారుడిని పోషించుకుంటుంది. దీపిక జంగారెడ్డిగూడెంలోని ప్రైవేట్ కళాశాలలో చదువుకుంటుంది. ఈ క్రమంలో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చూసిన దీపిక తీవ్ర ఆవేదన చెందుతూ ఉండేది. పలుమార్లు చదువు మానేస్తానంటూ మానసిక వేదనకు గురవుతుండేది. మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తల్లీ కుమార్తె అనుమానాస్పద మృతి

ఆలస్యంగా వెలుగులోకి

ప్రజాశక్తి - మండవల్లి

తల్లి, కుమార్తె అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన పెనుమాకలంకలో సంచలనం రేకెత్తించింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పెనుమాకలంకలో తల్లీ కుమార్తెలు అయిన ముంగర పార్వతి (60), ఎం.నాగమణి(42) నివాసం ఉంటున్నారు. పార్వతి మొదటి భర్త చనిపోవడంతో కొల్లాయలంకకు చెందిన ముంగర రాంబాబును రెండో వివాహం చేసుకుంది. వీరికి కుమార్తె కామాక్షి, కుమారుడు లక్ష్మీనారాయణ ఉన్నారు. రెండో భర్త రాంబాబు గత 12 ఏళ్ల క్రితం మృతి చెందడంతో పార్వతి స్వగ్రామమైన పెనుమాకులంకలో మొదటి సంతానమైన నాగలక్ష్మితో కలిసి ఉంటుంది. నాగలక్ష్మి మిషన్ కుట్టుకుంటూ తల్లిని పోషించుకుంటుంది. ఈ క్రమంలో గత రెండు రోజుల నుంచి పార్వతి, నాగమణి ఎవరికీ కనిపించకపోవడంతో గ్రామస్తులు వారి ఇంటి వద్దకు వెళ్లి పరిశీలించగా ఇరువురు మృతి చెంది ఉండంతో పోలీసులకు, పార్వతి రెండో సంతానమైన కుమార్తె కుమారుడులకు గ్రామస్తులు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వివరాలను సేకరించి శవ పంచనామా నిమిత్తం మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. పార్వతి కుమార్తె ముంగర కామాక్షి ఇచ్చిన రిపోర్టుపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ రామచంద్రరావు తెలిపారు.

అటవీ కలప తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

జీలుగుమిల్లి :మండలంలోని ములగలంపల్లి సెక్షన్ పరిధిలో అటవీ కలప తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ములగలంపల్లి సెక్షన్ అధికారి కె.రాంబాబు తెలిపారు. ఇటీవల కాలంలో సెక్షన్ పరిధిలో రాత్రిళ్లు పహారా కాస్తుండగా రౌతుగూడెం సమీపంలో, అంతర్వేదిగూడెం సమీపంలో మూడు ట్రాక్టర్లు వెదురు కర్రలతో, రెండు ట్రాక్టర్లు పొగాకు బ్యారెన్‌లకు బాదులను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని బుధవారం కేసు నమోదు చేసి జంగారెడ్డిగూడెం అటవీ శాఖ రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

నాటుసారా స్వాధీనం

టి.నరసాపురం : మండలంలోని టి.నరసాపురం, కృష్ణాపురం గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. చింతలపూడి ఎక్సైజ్ సిఐ పి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... టి.నరసాపురం పంచాయతీలోని మెట్టగూడెంలో బుధవారం దాడులు చేశారు. ఈ దాడిలో మెట్టగూడేనికి చెందిన మహిళ వద్ద నుంచి రెండు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కృష్ణాపురంలో చేసిన దాడిలో వ్యక్తికి సంబంధించిన వంద లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి మూడు లీటర్ల నాటుసారా స్వాధీన చేసుకుని పరారీ కేసు నమోదు చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

నూజివీడు ఆర్‌జియుకెటిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు ఆర్‌జియుకెటి ట్రిపుల్ ఐటి ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా మూడో రోజు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. యానాది కాలనీ, సంకొల్లు, యనమదల, గొడుగువారిగూడెం గ్రామాలతో పాటు సమీప గ్రామాల నుంచి సుమారు 200 మంది ప్రజలు వైద్య సేవలు పొందారు. అమెరికన్ హాస్పిటల్ వైద్యులు అడ్విన్, ప్రవీణ్, సంధ్య, నర్సింగ్ సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం అతిథులు, ప్రోగ్రాం ఆఫీసర్లు, వాలంటీర్లు అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఎంపిడిఒ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛ భారత కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ ఫ్రీ అవేర్నెస్ ర్యాలీ చేశారు.

సాంకేతిక వర్క్‌షాపు

ఆర్‌జియుకెటి నూజివీడు క్యాంపస్‌లో టెక్‌జైట్-25 కార్యక్రమంలో భాగంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సాంకేతిక వర్క్‌షాపును బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మిస్టర్ జి.జయకృష్ణ, ఆధునిక సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో స్ప్రింగ్ బూట్ ప్రాముఖ్యత, ఎఐతో జావా సమీకరణ వంటి అంశాలపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా రెస్ట్ ఎపిఐ డెవలప్‌మెంట్, జెఎస్ఒఎన్ ద్వారా డేటా ఎక్స్ఛేంజ్, హెచ్‌టిటిపి మెథడ్స్, పోస్ట్‌మాన్ ద్వారా ఎపిఐ టెస్టింగ్, డేటాబేస్ ఇంటిగ్రేషన్ వంటి అంశాలను ప్రయోగికంగా వివరించారు.

పేదలకు చేయూత సిఎం సహాయ నిధి : మంత్రి

నూజివీడు టౌన్ : రాష్ట్ర ప్రజల మెరుగైన వైద్యానికి చేయూత ముఖ్యమంత్రి సహాయనిధి అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. నూజివీడు నియోజకవర్గం ఆగిరపల్లి మండలం కృష్ణవరం గ్రామానికి చెందిన జి.శశాంక్ కుటుంబానికి సుమారు రూ.2.24 లక్షల సిఎం సహాయ నిధి ఎల్ఓసి చెక్కును ఆయన అందించారు. వట్టిగుడిపాడు గ్రామానికి చెందిన కె.తిరుపతిరావు కుటుంబానికి సుమారు రూ.1లక్ష చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న నిరుపేదలకు సిఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు.

టిడిపి జిల్లా ఉపాధ్యక్షులుగా రావూరి కృష్ణ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

టిడిపి జిల్లా ఉపాధ్యక్షులుగా రావూరి కృష్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెప్పారు.

జిల్లా అధికార ప్రతినిధిగా రాజ్‌పాలు

టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా బొబ్బర రాజుపాలేనికి చెందిన రాజ్‌పౌలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపిలో తన సీనియారిటీని, తన సేవలను గుర్తించి జిల్లా అధికార ప్రతినిధిగా తనను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు

పోలీస్ శాఖ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్

మండలంలోని రామవరంలో వేలేరుపాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రంం హాస్పిటల్ వారిచే బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుక్కునూరు సిఐ రమేష్‌బాబు, కుక్కునూరు ఎస్ఐ రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవీన్‌కుమార్ మాట్లాడారు. హాస్పిటల్స్ సిబ్బంది శిబిరానికి వచ్చిన రోగులకు అన్ని పరీక్షలు చేసి వారికి కావాల్సిన మందులు అందించారు. స్థానిక వర్తక సంఘం ఆధ్వర్యంలో కుక్కునూరు సిఐ రమేష్‌బాబును, ఎస్ఐ నవీన్‌కుమార్‌ను శాలువాతో సన్మానించి వారి ధన్యవాదాలు తెలిపారు.

సున్నంపూడి బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

కలిదిండి :సున్నంపూడి విషాద ఘటనలో మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు డిమాండ్ చేశారు. మండలంలోని సున్నంపూడిలో భర్త, కుమారుడిని ప్రమాదంలో కోల్పోయి తీవ్ర శోకంలో ఉన్న తిరుమలశెట్టి మంగమ్మను బుధవారం ఆయన పరామర్శించారు. ప్రమాదంలో మృతి చెందిన తిరుమల శెట్టి ఆంజనేయులు, వెంకటకృష్ణ, కొల్లి వెంకటేశ్వరరావులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని దొరమామిడిలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుస్తులు, కిట్లు అందించారు. ఈ కార్యక్రమానికి సర్పంచి తెల్లం రాముడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా హెల్త్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజా హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కడిమి రాజేష్‌కుమార్ మాట్లాడారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

మహిళా కానిస్టేబుల్‌కు అభినందన

ప్రజాశక్తి - పోలవరం

ఏలూరులో జరిగిన పోలీస్ అథ్లెటిక్స్ పోటీల్లో విజేతగా నిలిచిన పోలవరం మహిళా కానిస్టేబుల్ నాగలక్ష్మిని సిఐ బాలసురేష్‌బాబు, ఎస్ఐ పవన్‌కుమార్ బుధవారం అభినందించారు. పోలీస్ అథ్లెటిక్స్‌లో 800 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానంలో నిలిచిన మహిళా కానిస్టేబుల్ నాగలక్ష్మిని ఎస్‌పి అభినందించి సర్టిఫికెట్ అందించడం పట్ల పోలీస్ స్టేషన్ రైటర్ భీమశేఖర్, స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

CHANGE OF NAME

I, **THOTA RAMADEVI** (New Name) **W/o THOTA RAMAKRISHNA**, Flat No. 107, Virupaksha Homes, Beside Viswakavi School, Chinamiram Village,Bhimavaram Mandal, W.G.Dist - 534204, A.P, I have changed my name from **RAMALAKSHMI KATREDDI** (Old Name) to **THOTA RAMADEVI** (New Name). Henceforth all my documents and correspondence will be continue with my new name as **THOTA RAMADEVI** for all purposes.

శ్రీగోకులకృష్ణ యాదవ సేవా ట్రస్టు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ముసునూరు

శ్రీ గోకులకృష్ణ యాదవ సేవా ట్రస్టు పదో నూతన సంవత్సర-2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల పరిధిలోని చెక్కపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కృష్ణుని ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు చిర్రా కోటేశ్వరరావు, ఆధ్యాత్మిక సలహాదారులు జువ్వనబోయిన నరసింహారావ (సిద్ధాంతి), ఉపాధ్యక్షులు మానికల గంగాధర్, ఫౌండర్ ట్రెజరర్ ఆర్ల గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాట్రు తారకేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి చింతా నాగమణి, తట్టుకోళ నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వేల్పురి శివాజీ, నాగేశ్వరరావు, ఆర్ల వెంకటేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు కందుల పిచ్చయ్య, పాకనాటి రాజారావు, తలకొండ భాస్కరరావు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన సిపిఐ శత వార్షికోత్సవాలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

కష్టజీవుల వెన్నంటే ఎర్రజెండా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్ తెలిపారు. సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య జెండా ఊపి ప్రారంభించారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశం కర్, జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటే శ్వరరావు, ఏరియా సహాయ కార్యదర్శి కూరెళ్ల వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మి ఇందిరా, ఏరియా కార్య వర్గ సభ్యులు మావూరి విజయ, కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మి, గొర్లి స్వాతి, సాయన అభిలాష్ కుమార్, కొండేటి రాంబాబు, మల్ల కనక, ఎఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : సిపిఐ శత జయంతోత్సవాలు ఎర్రంపేట గ్రామంలో నిర్వహించారు. సీనియర్ నాయకులు దుగ్గిరాల నారాయణరావు మాట్లాడారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. కొయ్యలగూడెంలో 28వ తేదీన సిపిఐ మహా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ తాడిగడప ఆంజనేయరాజు తెలిపారు.

వేలేరుపాడు రూరల్ : పూచీరాలకాలనీలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సీనియర్ నాయకులు ఎండి మునీర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిస రాము, రామవరం సర్పంచి పిట్టా ప్రసాద్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్ర మధు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం ముందు
గ్రౌండ్ & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.
Goverment Of India

ఓ.ఏ. 1119/2025
బిట్వీన్
బ్యాంక్ ఆఫ్ బరోడా, బాపులపాడు బ్రాంచి, హనుమాన్ జంక్షన్, కృష్ణాజిల్లా, ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి ...దరఖాస్తుదారు బ్యాంక్
మరియు
శ్రీమతి మద్దాల వెంకట లక్ష్మి ...డిఫెండెంట్
శ్రీమతి మద్దాల వెంకట లక్ష్మి, భర్త: ఎం. దుర్గా ప్రసాద్, డి.నెం: 10-54, శ్రీరామ్ నగర్, 4వ రోడ్డు, శనివారపుపేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534003. (ఏకైక ప్రతివాది)
ఏకైక ప్రతివాదికి పత్రికా ప్రచురణ ద్వారా సమన్లు జారీ చేయుటకు ప్రత్యామ్నాయ సర్వీస్
దరఖాస్తుదారు బ్యాంక్ మీపై ఋణాల రికవరీతో పాటు ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఉపశమనాల రికవరీ కోసం, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలకు చెల్లించవలసిన ఋణాల రికవరీ చట్టం, 1993 లోని సెక్షన్ 19 క్రింద ఈ ట్రిబ్యునల్‌లో దరఖాస్తును దాఖలు చేసింది.
ఈ దావాకు సమాధానం ఇవ్వడానికి మీరు **డి.05.01.2026 నాడు ఉదయం 10.30** గంటలకు లేదా ఆ తరువాత ట్రిబ్యునల్ సౌలభ్యం ప్రకారం వెంటనే ట్రిబ్యునల్ ముందు హాజరై, లిఖితపూర్వక వాంగ్మూలాన్ని దాఖలు చేయవలసిందిగా ఇందుమూలంగా మీకు సమన్లు జారీ చేయడమైనది.
మీరు ఏవైనా డాక్యుమెంట్లను దాఖలు చేయదలిస్తే, మీరు వాటిని లిఖితపూర్వక వాంగ్మూలంతో పాటు ఒక జాబితాతో దాఖలు చేయవచ్చు.
మీరు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది/ప్లీడర్ ద్వారా ట్రిబ్యునల్ ముందు హాజరైనప్పుడు, మీ రిజిస్టర్డ్ చిరునామాను మరియు హాజరు మెమోను తప్పనిసరిగా దాఖలు చేయాలి.
పై పేర్కొన్న రోజున మీరు హాజరుకావడంలో విఫలమైతే, మీరు లేకుండానే విచారణ జరిపి తీర్పు ఇవ్వబడుతుందని గమనించగలరు.
నా చేతుల మీదగా మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో డి.01.12.2025 తేదీన ఇవ్వబడింది.
సమన్లు జారీ చేసే అధికారం
అధీకృత అధికారి సంతకం

ప్రకటన
మా క్లయింటు గంగానమ్మ టవర్స్, గంగానమ్మ గుడివెనుక, గొల్లపూడి విజయవాడ, రూరల్ మండలం, కాపురస్తులు శ్రీ మానికొండ రమేష్‌బాబుగారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా... ఈ దిగువ ఐటం నెం. 1 టు 4 దాఖల షెడ్యూలు ఆస్తులను మా క్లయింటు ఈ క్రింద తెలిపిన రిజిష్టర్ విక్రయ దస్తావేజుల ద్వారా వారి పేరున క్రయం పొందియున్నారని తెలిపియున్నారు.

ఐటం నెం	దస్తావేజు తేది	దస్తావేజు నెం.	సబ్-రిజిష్ట్రార్ ఆఫీసు
1.	20-01-2009	125 / 2009	నూజివీడు
2.	19-12-2005	5466 / 2005	కంచికచర్ల
3.	19-12-2005	5467 / 2005	కంచికచర్ల
4.	30-11-2006	5646 / 2006	నూజివీడు

మా క్లయింట్ పైన తెలిపిన 4 ఒరిజినల్ దస్తావేజులను తన బ్యాగ్‌లో పెట్టుకొని తన బైకు పైన విజయవాడ, స్వాతి సెంటర్, భవానిపురం వద్దగల ఫొటోస్టాట్ సెంటర్ నందు ఫొటోస్టాట్ తీయించుకొని ఇంటికి తిరిగి వచ్చుచుండగా దారిలో సదరు ఒరిజినల్ దస్తావేజులు గల బ్యాగ్ ఎక్కడో జారిపడిపోయినది. మా క్లయింట్ ఫొటోస్టాట్ సెంటర్ వద్దకు వెళ్ళి పరిసరాలలో విచారించినప్పటికి సదరు బ్యాగ్ కనిపించలేదు. కావున పై నెంబరుగల ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనను దొరికిన ఎడల మాకు గాని మా క్లయింటుకుగాని అందజేయవలసినదిగా కోరుచున్నాము. కావున షెడ్యూల్ ఆస్తులపై దస్తావేజు ద్వారా ఎవరైనను మా క్లయింటు ప్రమేయము లేకుండా ఏవైనా లావాదేవీలు జరిపిన ఎడల అవి చట్టరీత్యా చెల్లనేరవు మరియు మా క్లయింటును బైండు చేయజాలవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్
ఐటం నెం. 1: ప్రస్తుత ఏలూరు జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) నూజివీడు సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, ఆగిరిపల్లి రెవెన్యూ మండలం, నూగొండపల్లి గ్రామము దాఖల ఆర్.యస్.నెం. 157/3 దాఖల, ఫ్లాట్ నెం 1 దాఖల చ॥గ॥ 398.27 ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** అ. 30లు వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** ప్లాటు నెం. 2 దాఖల ఆస్తి హద్దు; **పడమర:** సర్నాల పరశురామయ్య వగైరాల భూమి; **ఉత్తరం:** విజయవాడ-ఆగిరిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు.
ఐటం నెం.2: ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) కంచికచర్ల సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, పరిటాల గ్రామము దాఖల ఆర్.యస్.నెం. 544/2 దాఖల, ఫ్లాట్ నెం 32 దాఖల చ॥గ॥ 100 ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** మాచే వదలబడిన రోడ్డు హద్దు; **దక్షిణం:** ప్లాటు నెం. 33 హద్దు; **పడమర:** ప్లాటు నెం. 42 హద్దు; **ఉత్తరం:** ప్లాటు నెం. 31 హద్దు;
ఐటం నెం.3: ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) కంచికచర్ల సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, పరిటాల గ్రామము దాఖల ఆర్.యస్.నెం. 544/2 దాఖల, ఫ్లాట్ నెం 4 దాఖల చ॥గ॥ 100 ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** మాచే వదలబడిన రోడ్డు హద్దు; **దక్షిణం:** ప్లాటు నెం. 5 హద్దు; **పడమర:** ప్లాటు నెం. 21 హద్దు; **ఉత్తరం:** ప్లాటు నెం. 3 హద్దు;
ఐటం నెం. 4: ప్రస్తుత ఏలూరు జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) నూజివీడు సబ్-రిజిస్ట్రార్ ఇలాకా, నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో చేరిన నూజివీడు పట్టణము, దాఖల ఆర్.యస్.నెం. 399, 400, 401 మరియు 798, ఎల్.పి. నెం. 60/06/జి లోని ప్లాట్ నెం. 1 దాఖల చ॥గ॥ 273.5 ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** ప్లాను దాఖల అ. 40లు వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** ప్లాను దాఖల ప్లాటు నెం. 2 దాఖలు; **పడమర:** ప్లాను దాఖల చూపబడిన ఖాళీ స్థలము; **ఉత్తరం:** మండలపరిషత్ పాఠశాల స్థలము.
ఇట్లు: **డి.పి. రామకృష్ణ, ఐ. రామారావు, డి. పృథ్వీ.** న్యాయవాదులు
డో.నెం. 59-5-2, ఐ.టి.ఐ. బస్టాప్ లైన్, అశోక్ నగర్, విజయవాడ-10 ✆ 98490 82858

పాస్‌పోర్ట్ పోయినది
ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు ఎన్.టి.ఆర్. కాలనీ, వార్డు నెం.1, డోర్ నెం. 2-44/5రు కాపురస్తులు మంత్రి సాయిబాబా, S/o మంత్రి తులసి ఆనందరావు, వయస్సు 35 సం.రం.లుకు సంబంధించిన నా పాస్‌పోర్ట్ నెం.K7116540 గల నెంబర్ పాస్‌పోర్ట్ తేది.10.12.2025 వ తేదీన మా ఇంటి నుండి ఫైర్ స్టేషన్ సెంటర్‌లో జిరాక్స్ తీసుకొనుటకు బైక్ పై వెళ్తుండగా పడిపోయినది. ఎంత వెతికినా కనబడలేదు. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు.
సంప్రదించండి: 91008 02799

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT & SESSIONS JUDGE AT ELURU
E.P.609/2025
A.C.P.No.CIFCO/HL/250/2024
బిట్వీన్ :
చోళ మండలం ఇన్వెస్ట్‌మెంట్స్ & ఫైనాన్స్ కంపెనీ లి., ...DHR/పిటిషనర్
&
మాడపాటి గంగాధరరావు ...JDR/రెస్పాండెంట్
పై నంబరు గ్రంథంలో JDR 1/R1 మాడపాటి గంగాధరరావు, S/o.వెంకటేశ్వరరావు, D.No.5-58, పోతునూరు గ్రామం, దెందులూరు మండలం అనువారికి నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారి ఎదుట ది.31-12-2025 తేది ఉదయం గం.10.30 ని॥లకు స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అంబటి మణికుమార్
అడ్వకేట్, ఏలూరు.
సెల్ : 9441640035

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT & SESSIONS JUDGE AT ELURU
E.P.609/2025
A.C.P.No.CIFCO/HL/250/2024
బిట్వీన్ :
చోళ మండలం ఇన్వెస్ట్‌మెంట్స్ & ఫైనాన్స్ కంపెనీ లి., ...DHR/పిటిషనర్
&
మాడపాటి గంగాధరరావు ...JDR/రెస్పాండెంట్
పై నంబరు గ్రంథంలో JDR 1/R1 మాడపాటి గంగాధరరావు, S/o.వెంకటేశ్వరరావు, D.No.5-58, పోతునూరు గ్రామం, దెందులూరు మండలం అనువారికి నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారి ఎదుట ది.31-12-2025 తేది ఉదయం గం.10.30 ని॥లకు స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అంబటి మణికుమార్
అడ్వకేట్, ఏలూరు.
సెల్ : 9441640035

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.1444 OF 2022
Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff
And
D1 Sri K. Bala Krishna (Died)& another
D2. Smt. Kannikanti Kanaka Durga W/o. Late Sri K.Bala Krishna, aged not known to the plaintiff but major, R/o. D.No.5-101, Tukkuluru, Nuzivid-521201, A.P. ...Defendants
The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,76,355.02 Ps. (Rupees One Lakh seventy six Thousand three Hundred fifty five and Two Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **23-01-2026** for your appearance in person or through duly appointed Advocate at **10-30**A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500 036

మహారాజశ్రీ మూడవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు
O.S.No.185/2025
బిట్వీన్ :
కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ రిప్రజంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, ఏలూరు ...వాది
మరియు
కోడూరి వెంకట సుబ్బారావు మరియు వగైరాలు ...ప్రతివాదులు
పై నెంబరు గ్రంథమును వాది బ్యాంకు, ప్రతివాదులపైన రూ.3,51,161/-లకు వడ్డీతో సహా డిక్రీ ఇప్పించమని పైకోర్టు వారిని కోరుచూ దాఖలు చేసియున్నారు. దానిపై 1,3 ప్రతివాదులు అయిన **1వ ప్రతివాది :** కోడూరి వెంకట సుబ్బారావు, S/o.అచ్యుతరామయ్య, D.No.5-49/2, ఓల్డ్ రైస్‌మిల్, వేగివాడ గ్రామం, పెదవేగి మండలం, ఏలూరు జిల్లా.
3వ ప్రతివాది : మింద శ్యాంబాబు, S/o.సుదర్శనమ్, D.No.2-14, పంచాయతి ఆఫీసు దగ్గర, వేగివాడ గ్రామం, పెదవేగి మండలం, ఏలూరు జిల్లా.
అనువారలకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్నఎడల ది.16-1-2026వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.
అట్లూరి పవన్ కుమార్
ఏలూరు న్యాయవాది, ఏలూరు.
తేది.22-12-2025 సెల్: 9848837162

మహారాజశ్రీ 5వ జిల్లా అదనపు న్యాయస్థానం, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు
E.P.No.557/2025
in
ARB Case No.ARC/FSBFL/2395/2024
(On the file of Arbitral Triunal of Justice of Thiru G.Kumanan, Villivakkam, Chennai, Tamil Nadu)
Between:
M/s.Five Star Business Finance Limited Represented by it's Authorized Signatory ...Petitioner/DHR
And
1.Karuturi Jayalakshmi & Others ...Respondents/JDR's
పై నెంబరు E.P లో 1వ ప్రతివాది / 1st JDR అయిన్న కారుటూరి జయలక్ష్మి, W/o.బాలస్వామి, హిందు, నివాసం డోరునెం. 4/2, అంబేద్కర్ సెంటర్, జలపావారిగూడెం, కామవరపుకోట మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్.534449 అనువారికి కోర్టు సమన్లు అమలు కానందున శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 31-12-2025 ఉదయం 10.30 గంటలకు పైకోర్టులో మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల సదరు విషయమై మీకు పరోక్షంగా విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది. ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గొర్రెల సతీష్ (GSKN)
అడ్వకేట్, Autodidact Law Chamber, గాంధీనగర్, ఏలూరు, ఏలూరు జిల్లా.
సెల్: 9848611998

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి కోర్టు జూనియర్ డివిజన్, భీమవరం
O.S.No.398/2025
Between:
వాది : కాసాని సత్యనారాయణ, S/o.ధర్మరావు, వయస్సు 79 సంవత్సరములు, R/o.D.No.26-15-69, అన్నగారి చర్చి ఎదురుగా, ST కాలనీ బలుసుముడి, భీమవరం-534202, భీమవరం మండలం, ప.గో.జిల్లా.
ప్రతివాది: నందమూరి మురళీ నగేంద్ర వెంకట సత్య వరప్రసాద్, S/o.శ్రీ హరి ఉదయ భాస్కర మోహనరావు, వయస్సు 55 సం॥ములు, R/o.D.No.12-4-44, 17th ward, గునుపూడి, భీమవరం-534201, భీమవరం మండలం, ప.గో.జిల్లా.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు నుండి ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను మీకు అందని దర్మిలా శ్రీకోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసును వేసి ఉన్నారు. పై నెంబరు దావా ది.06-01-2026 తేదికి వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఉదయం గం.10.00 ని॥లకు పైకోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను వినిపించ వల్సిందిగా లేని ఎడల మీ పరోక్షమునందు మీకు వ్యతిరేకముగా విచారణ జరుగును.
వాయిదా తేది: 06-01-2026
వాది తరుపు న్యాయవాదులు
N.V.P.Seshasayi, K.B.R.Sekhar, K.V.Sainath. Cell: 9391987799

వేలం ప్రకటన
మహారాజశ్రీ భీమవరం మొదటి అదనపు తరగతి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.13/2024 in O.S.No.193/2020
DHR: మచ్చ అప్పన్న
JDR : ఇళ్ళా త్రిమూర్తులు
ది.05-01-2026వ సం.రం తేదీన ఈ నెంబర్ JDR తాలుకు యి దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని పై కోర్టులో ఉదయం 10-30 ని॥లకు పైకోర్టు వారు వేలం జరిపెదరు. కావలసినవారు సదరు వేలములో పాల్గొని వేలం పాట పాడుకొనవలెను.
వేలం కావలసిన E.P షెడ్యూల్ దాఖలా ఆస్థి వివరం
SCHEDULE
W.G.Dt., Bhimavaram SRO, Goraganamudi Panchayat area, Goraganamudi Village, Palakoderu Mandal, an extent of 113.43 Sq Yds in RCC roofed building bearing D.No.4-1 in R.S.No.238 of Goraganamudi Palem, is bounded by :
East:House and site of Illa Rambabu,
West : House and site of Illa Yedukondalu,
North: Joing Fresh water Tank,
South : Joint Lane.
Approximate Value of DHR : Rs.4,00,000/-
Court Field asst. Value : Rs.15,00,000/-
K.V.Ramesh
Pennada, Advocate for D.H.R.
Cell: 9440386068

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి కోర్టు జూనియర్ డివిజన్, భీమవరం
I. A. NO. 832/2025
O.S.No.398/2025
Between:
వాది/పిటిషనర్ : కాసాని సత్యనారాయణ, S/o.ధర్మరావు, వయస్సు 79 సంవత్సరములు, R/o.D.No.26-15-69, అన్నగారి చర్చి ఎదురుగా, ST కాలనీ బలుసుముడి, భీమవరం-534202, భీమవరం మండలం, ప.గో.జిల్లా.
ప్రతివాది/రెస్పాండెంటు: నందమూరి మురళీ నగేంద్ర వెంకట సత్య వరప్రసాద్, S/o.శ్రీ హరి ఉదయ భాస్కర మోహనరావు, వయస్సు 55 సం॥ములు, R/o.D.No.12-4-44, 17th ward, గునుపూడి, భీమవరం-534201, భీమవరం మండలం, ప.గో.జిల్లా.
పై నెంబరు పిటిషనర్/దావాలో ప్రతివాది/రెస్పాండెంటు అయిన మీకు కోర్టు నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీకు అందని దర్మిలా శ్రీకోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసును వేసి ఉన్నారు. పై నెంబరు పిటిషనర్/దావా ది.06-01-2026 తేదికి వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఉదయం గం.10.00 ని॥లకు పైకోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను వినిపించ వల్సిందిగా లేని ఎడల మీ పరోక్షము నందు మీకు వ్యతిరేకముగా విచారణ జరుగును.
వాయిదా తేది: 06-01-2026
వాది తరుపు న్యాయవాదులు
N.V.P.Seshasayi, K.B.R.Sekhar, K.V.Sainath. Cell: 9391987799